మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 200
పేజీలు : 3

మంగళవారం 17 ఫిబ్రవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక అభినందనలు

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో:**



రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి.మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా హస్తం హవ కొనసాగింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా మంగళవారం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పెబ్బేరు, వనపర్తి మున్సిపాలిటీలను సైతం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా వారిని అభినందించారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని తాను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తారని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.

# పొద్దున్నే ఫీల్డ్‌లో లేపోతే
# పోస్ట్ ఊస్టింగే

## అధికారులకు సీఎం సీరియస్ వార్నింగ్!







**టి మీడియా,ఫీబ్రవరి 17,హైదరాబాద్ బ్యూరో:**

సచివాలయంలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. నగరాభివృద్ధిలో సాంకేతికతను మరింతగా ఉపయోగించాలని సీఎం ఆదేశించారు. ప్రధాన జంక్షన్ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు అంశంపై అధ్యయనం చేయాలని సూచించారు. భారీ ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల్లో పీపీపీ విధానంలో స్కైవాక్ బ్రిడ్జల నిర్మాణంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రకటన బోర్డుల ఏర్పాటులో నియంత్రణ అవసరమని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారానికి 10 శాతం అడ్వర్టైజింగ్ స్పేస్ కేటాయించాలని, ప్రతి సంవత్సరం ఫీజు వసూలు చేయాలని సూచించారు. అనధికార ప్రకటన బోర్డులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.నగరంలో వీధిదీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం పేర్కొన్నారు. లైటింగ్ వ్యవస్థకు యూనిఫాం కోడ్ అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. జీహెచ్ఎంసీ విభజనతో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, మూడు కార్పొరేషన్లలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అన్ని పార్కుల పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు.త్వరలో ప్రతి జోన్‌ను స్వయంగా పర్యటిస్తానని సీఎం తెలిపారు. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని స్పష్టం చేశారు. కొత్తగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ప్రత్యేకంగా ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

### పీపీపీ విధానంలో నిర్మాణాలు :

హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ అధికంగా ఉన్న చోట స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. అవసరమైన చోట పీపీపీ విధానంలో స్కైవాక్‌లు నిర్మించాలని తెలిపారు. నెక్లెస్‌రోడ్ రైల్వేస్టేషన్ వద్ద మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

### ఆదాయానికి గండి పడకుండా చర్యలు

ప్రకటన బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం ప్రకటన బోర్డులు కేటాయించాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికోసారి ఫీజు వసూలు చేయాలని అన్నారు.

### పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి

నగరంలో వీధిదీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూడు కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని అధికారులకు సూచించారు. త్వరలో ప్రతి జోన్‌లో పర్యటిస్తానని వెల్లడించారు. రోడ్లు శుభ్రంగా లేకుంటే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు పొద్దున్నే ఫీల్డ్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. సీఎస్, సీఎంవో సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్‌తో కలిసి సీఎం రేవంత్? రెడ్డి సమీక్ష జరిపారు.



# 23న కేబినెట్ భేటీ

## బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు ..?

**టి మీడియా,ఫీబ్రవరి 17,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 2026-27 వార్షిక బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ, నిధుల కేటాయింపులు, కొత్త పథకాల అమలుపై ఈ భేటీలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది.ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం కానున్నట్లు సమాచారం ఉన్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు చేయనున్నారు. సుమారు 10 నుండి 15 రోజుల పాటు ఈ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా.. వివిధ ప్రభుత్వ శాఖల వారీగా నిధుల కేటాయింపులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగాలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతపైచర్చించనున్నారు.వీటితో పాటు.. ఎన్నికల హామీలైన ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాలకు అవసరమైన ఆర్థిక వెసులుబాటుపై కేబినెట్ తుది నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలో కొత్తగా అమలు చేయాలని భావిస్తున్న కొన్ని సంక్షేమ పథకాలపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది. గత బడ్జెట్ కంటే ఈసారి కేటాయింపులు మరింత వాస్తవిక దృక్పథంతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది.కేంద్రం నుండి రావాల్సిన నిధులు, రాష్ట్ర స్వంత ఆదాయ వనరులపై కూడా మంత్రులు సమీక్షించనున్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్ని శాఖల అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత, ఫిబ్రవరి చివరి వారంలో లేదా మార్చి మొదటి వారంలో బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

## అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ-2026కు సర్వం సిద్ధం

- విశాఖ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**టి మీడియా,ఫీబ్రవరి 17, విశాఖబ్యూరో:**



బుధవారం నుంచి విశాఖ సాగర తీరంలో జరిగే అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ 2026కు సర్వం సిద్ధమైంది. రేపు జరిగే ఈ ఐఎఫ్?ఆర్?లో పాల్గొనేందుకు 72 దేశాలకు చెందిన 74 కుపైగా యుద్ధనౌకలు, 50కి పైగా నేవీ ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లు తీరంలో విన్యాసాలు చేశాయి. భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఐఎన్?ఎసన్? విక్రాంత్ మిలాన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మహిళా నావికాదళ అధికారులు దీనికి సారథ్యం వహించనున్నారు. ఇప్పటికే ఫ్లీట్ రివ్యూ 2026 సన్నాహక నిర్వహణ పూర్తి చేయగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖకు చేరుకున్నారు.

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఎంపీ శ్రీభరత్ రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం ఈస్టర్న్ నావెల్ కమాండ్ చోళాకు రాష్ట్రపతి చేరుకున్నారు. ఈ రాత్రి నౌకాదళ అధికారులతో రాష్ట్రపతి విందులో పాల్గొంటారు. ఈ విందులో గవర్నర్ అబ్దుల్ నజీర్, పవన్ కల్యాణ్?తో పాటు భారత నౌక దళ ఉన్నతాధికారులు, విదేశీ నౌకాదళాధిపతులు పాల్గొంటారు. త్రివిధ దళాల సుప్రీం కమాండర్ రాష్ట్రపతి ఐఎఫ్?ఆర్?ను వీక్షించనున్నారు. ఉదయం నావెల్ జెట్టి వద్ద సీఎం చంద్రబాబు ముర్ముకు స్వాగతం పలుకుతారు.విశాఖ సాగర తీరం ప్రపంచ యుద్ధ నౌకాదళ ఉత్సవానికి భారత నౌకాదళం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో వివిధ దేశాల నౌకల రాక సైతం మొదలైంది. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలన్ 2026, నేవీ చీఫ్?ల కాన్ క్లేవ్?కి విశాఖ నగరం వేదికైన తరుణంలో ఏర్పాట్లపై గత 3 నెలలుగా జిల్లా యంత్రాంగం పెద్ద కసరత్తే చేసింది. ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఫ్లీట్ రివ్యూ-2026), 19న ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, మిలన్?, 20న 'ఐయాన్స్ కాన్?క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ఆకట్టుకునేలా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్'**

19వ తేదీ సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులో 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్' నిర్వహిస్తారు. వివిధ దేశాల నౌకా దళాల కవాతు ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రపంచ దేశాల సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తాయి. ఈ కవాతు బీచ్ రోడ్డులోని పార్క్ హోటల్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు నిర్వహిస్తారు. భారత నౌకాదళ ఫైటర్ జెట్స్, పారాచూట్లు, హెలికాప్టర్లతో ఆకాశంలో అద్భుత విన్యాసాలు ప్రదర్శించనున్నారు. ఆ తర్వాత నౌకాదళ లేజర్ షోలు, బ్యాండ్ ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. ఈనెల 20న 'ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం కాన్? క్లేవ్ ఆఫ్ చీఫ్స్' నిర్వహించనున్నారు.

### 7000 మంది పోలీసులతో బందోబస్తు

ఫ్లీట్ రివ్యూ, మిలాన్?ల కోసం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు సిద్ధం చేసింది. 7,000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. 64 డ్రోన్లతో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు జీవీఎంసీ ఆధ్వర్యంలో 119 అభివృద్ధి, సుందరీకరణ పనులను రూ.19 కోట్లతో చేపట్టి పూర్తి చేశారు. ఆర్కే బీచ్?లో ప్రధాన ప్రాంగణం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రముఖులు, వీఐపీలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీక్షకులు విన్యాసాలు చూసేందుకు గ్యాలరీలు సిద్ధం చేస్తున్నారు.వివిధ దేశాలకు చెందిన 23 యుద్ధనౌకలు: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఐఎఫ్?ఆర్?కు ఈఎన్?సీ చీఫ్ వైస్ అడ్మిరల్ ఆహ్వానించారు. ఈ ఫ్లీట్ రివ్యూలో ఎయిర్?క్రాఫ్ట్ క్యారియర్ విక్రాంత్, ఐఎన్?ఎస్ నీలగిరి, దిల్లీ, విశాఖ, రాజ్?పుత్, శివాలిక్, ఆర్నాలా, బ్రహ్మపుత్ర, తల్వార్ తరగతికి చెందిన స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన యుద్ధ నౌకలు, అణు జలాంతర్గాములతో పాటు వివిధ దేశాలకు చెందిన దాదాపు 23 యుద్ధనౌకలు పాల్గొననున్నాయి. అందుకు తగ్గట్లు సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేశారు.

## సినీనటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు

### నిందితుడు లొంగిపోవాలని ఆదేశం





**టి మీడియా,ఫీబ్రవరి 17, ఢిల్లీ బ్యూరో :**

సినీనటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. నిందితుడు సిద్ధార్థరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. సిద్ధార్థరెడ్డి లొంగిపోవాలని సుప్రీంకోర్టు 4 వారాల సమయం ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో హైకోర్టు ఖరారు చేసిన శిక్షను సుప్రీంకోర్టు సమర్థించింది.

**కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు**

ఇంటర్ చదువుతున్నప్పుడు ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి ప్రేమలో పడ్డారు. ఇంటర్ పూర్తయ్యాక ప్రత్యూష సినిమాల్లోకి వెళ్లాక, సిద్ధార్థరెడ్డి ఇంజినీరింగ్‌లో చేరాడు. తమ పెళ్లికి పెద్దలు ఒప్పుకోకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారు. 2002 ఫిబ్రవరి 23న ఇద్దరూ విషం తాగిన పరిస్థితిలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరడం అప్పట్లో కలకలం సృష్టించింది. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ 2002 ఫిబ్రవరి 24న ప్రత్యూష ప్రాణాలు విడించారు. చికిత్స తర్వాత మార్చి 9న సిద్ధార్థ రెడ్డి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కూల్‌డ్రింక్‌లో పురుగుమందు కలిపి తాగినట్లు టెస్ట్?లో పోలీసులు గుర్తించారు. ఆర్గానోఫాస్ఫేట్ అనే రసాయనం కారణంగా ప్రత్యూష మరణించారని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు వైద్యుల బృందం నివేదిక ఇచ్చింది. అందులో ఊపిరాడకుండా చేయడం, మరణానికి ముందు ఆమెపై లైంగిక దాడి వంటివి జరగలేదని తెలిపింది.

**ఆత్మహత్యకు ప్రేరేపించేలా**

2002లో సినీనటి ప్రత్యూష మృతి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే 2004లో ప్రత్యూష మృతిని పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆత్మహత్యకు ప్రేరేపించేలా సిద్ధార్థరెడ్డి వ్యవహరించారని ట్రయల్ కోర్టు సైతం తేల్చింది. ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ట్రయల్ కోర్టు తీర్పు ఇవ్వగా నిందితుడు సిద్ధార్థ రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్‌పై పలు దఫాల్లో విచారణ చేపట్టి హైకోర్టు 2011లో ఐదేళ్ల జైలు శిక్షను రెండేళ్లకు కుదించి, రూ.50 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఆ తీర్పును సైతం సిద్ధార్థ రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

**ఐదేళ్ల కఠినకారాగార శిక్ష**

సీబీఐ చేసిన దర్యాప్తు ఆధారంగా నిందితుడు సిద్ధార్థ రెడ్డిపై 306 (ఆత్మహత్యకు పురికొల్పడం), 309 (ఆత్మహత్యకు యత్నించడం) సెక్షన్ల కింద ఛార్జిషీట్ దాఖలు చేసింది. దీంతో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగారశిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ 2004 ఫిబ్రవరి 23న తీర్పు వెలువరించారు. దీనిపై సిద్ధార్థరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా జైలుశిక్షను రెండేళ్లకు తగ్గిస్తూ, జరిమానాను రూ.50 వేలకు పెంచుతూ 2011 డిసెంబరు 28న తీర్పు ధర్మాసనం తీర్పు ఇచ్చింది.

**పోస్టుమార్టం తీరుపై అసంతృప్తి**

ఈ కేసుపై సిద్ధార్థరెడ్డి, ప్రత్యూష తల్లి సరోజినీదేవి 2012లో సుప్రీంకోర్టులో వేర్వేరుగా అప్పీల్? పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ చేసిన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా నిందితుడు సిద్ధార్థ రెడ్డి నాలుగు వారాల్లోపు లొంగిపోవాలంటూ తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించింది. ప్రత్యూష కేసులో పోస్టుమార్టం జరిగిన తీరుపై అసంతృప్తి తెలిపింది. పోస్టుమార్టం నిర్వహించిన పద్ధతి సరిగా లేదన్న ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

**కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు మృతి**

ప్రత్యూష 1988లో చిత్రసీమలో అడుగు పెట్టింది. ప్రత్యూష ఇండస్ట్రీకి పరిచయమైన అనతి కాలంలోనే నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తన ఖాతాలో వేసుకుంది. కలుసుకోవాలని, రాయుడు, సముద్రం వంటి బ్లాక్?బస్టర్? సినిమాలతో హీరోయిన్?గా తన సత్తా చాటింది. హీరోయిన్?గా కెరీర్ పీక్?లో ఉన్నప్పుడు ప్రత్యూష హఠాన్మరణం అభిమానుల్లో తీవ్ర విషాదం మిగిల్చింది.

## కాంగ్రెస్ ఖాతాలో తొర్రూర్, జనగామ

లక్కీ డ్రాతో చైర్మన్లుగా శ్రవణ్, బాలమణి

3లో..

## ఏప్రిల్‌లో తమిళనాడు, బంగాల్, కేరళ ఎన్నికలు

### మార్చి రెండు లేదా మూడో వారంలో నోటిఫికేషన్!

**టి మీడియా,ఫీబ్రవరి 17, ఢిల్లీ బ్యూరో :**




తమిళనాడు, బంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్‌లో వివిధ తేదీల్లో జరగనున్నట్లు తెలిసింది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం మార్చి రెండు లేదా మూడో వారంలో నోటిఫికేషన్ ఇవ్వనుందని అధికారిక వర్గాలు తెలిపాయి. అయితే, తమిళనాడు, అసోం, కేరళ, బంగాల్ అసెంబ్లీ గడువు మే నెలలో ముగియనుంది. అదేవిధంగా, పుదుచ్చేరి అసెంబ్లీ గడువు కూడా జూన్ 15 నాటికి

మిగతా 3లో..


## నిర్యాణం

స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ బహుళ షష్ఠి శనివారము తేది 07-02-2026 రోజున మా సోదరుడు



**వనం లక్ష్మీ నరసింహారావు గారు**

పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము

**కార్యక్రమములు:**

ది. **16-02-2026** సోమవారము రోజున **దశదినావసరం**
ది. **17-02-2026** మంగళవారము రోజున **ఏకోద్దిష్టం, షోడశం**
ది. **18-02-2026** బుధవారము రోజున **సపిండీకరణం, మాసికం, ఆశీర్వచనం** జరుపబడును.

కావున మీరందరూ విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.

**కార్యస్థలము:**
మా సోదరుడి స్వగృహం నందు
బడంగ్‌పేట, హైదరాబాదు

**ఇట్లు:**
సోదరుడు- శ్రీ వనం వెంకటేశ్వర రావు (9705177443)
(9492059171)

# కోవా బన్ వలీకి అండగా నాగబాబు

• మేడారం మహా జాతరలో ఘటన

**టి మీడియా,ఫిబ్రవరి 17,కర్నూలు :**



చిరు వ్యాపారస్తులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె. నాగబాబు స్పష్టం చేశారు. పొట్టకూటి కోసం చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారిని భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదన్నారు. ఇటీవల కోవా బన్ను అమ్ముకుంటున్న ఒక చిరు వ్యాపారిపై జరిగిన ఘటన తర్వాత, అతను శివరాత్రి రోజున కూడా వ్యాపారం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేయడంతో.. వ్యక్తిగతంగా రూ.25 వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. చిరు వ్యాపారులు విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారని, ఎలాంటి అనుమానాలు ఉన్నా చట్టపరంగా అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్సీ కె. నాగబాబు సూచించారు. వలి వంటి చిరు వ్యాపారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా ఈ దాడిని ఖండిస్తూ ప్రకటనలు విడుదల చేయడం అభినందనీయమన్నారు.ఈ ఘటనను మత కోణంలో చూడొద్దని విజ్ఞప్తి చేసిన నాగబాబు.. తక్కువ మూలధనంతో స్వయం ఉపాధి చేసుకుంటూ కుటుంబాలను పోషిస్తున్న చిరు వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాల్లో 40 శాతం పైగా పేద ప్రజలు చిరు వ్యాపారులపై ఆధారపడుతున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నాగబాబు సూచించారు. ఇటీవల మేడారం మహా జాతరలో కర్నూలుకు చెందిన వలీ.. రూ.10కే కోవాబన్ను విక్రయిస్తుండగా కొందరు వ్యక్తులు అత్యుత్సాహంతో అతడిని ఇబ్బంది పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కుటుంబం వ్యాపారం చేసుకునేందుకు భయపడుతోంది. ఈ నేపథ్యంలో ఆయనలో ధైర్యాన్ని నింపేందుకు వలీకి రాజకీయ నాయకులూ అండగా నిలుస్తున్నారు.

# పేలిన మంజీర పైప్‌లైన్..

• అపార్ట్‌మెంట్లలోకి వరద

**టి మీడియా,ఫిబ్రవరి 17,హైదరాబాద్:**



మణికొండలో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో 1,200 మి.మీ. కలిగిన మంజీర నీటి పైప్‌లైన్‌అకస్మాత్తుగా పగిలిపోవడంతో భారీ నీటి లీకేజీ సంభవించిందని, దీని కారణంగా అంతర్గత రోడ్లు మునిగిపోయాయని, ఆ ప్రాంతంలోని నీటి సరఫరా కనెక్షన్‌లపై ప్రభావం పడిందని అధికారులు తెలిపారు. అంతర్గత రోడ్లు పూర్తిగా మునిగిపోవడంతో నివాసితులు భయాందోళనకు గురయ్యారు. మూడు నుంచి నాలుగు అడుగుల ఎత్తులో నీరు వారి ప్రాంగణంలోకి ప్రవేశించింది.ఈ సంఘటన మణికొండ ప్రాంతంలో 8,000 నుండి 10,000 కనెక్షన్లను ప్రభావితం చేసిందని మణికొండ హెచ్‌ఎండబ్ల్యూఎస్-ఎస్బీ జనరల్ మేనేజర్ డి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానికుల నుండి లీకేజీ గురించి అధికారులకు సమాచారం అందిన వెంటనే, ప్రభావిత ప్రాంతం నుండి అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంతలో, ఈ నీటి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేసే అన్ని వాల్వ్‌లు మరింత లీకేజీని నివారించడానికి మూసివేయబడ్డాయని ఒక అధికారి తెలిపారు. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను మార్చడానికి ఆ స్థలంలో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రాత్రి నాటికి పనులు పూర్తయి నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని సమాచారం. స్థానికులు నీటి లీకేజీ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, తమ ప్రాంగణంలోకి పెద్ద మొత్తంలో నీరు ప్రవేశించడంతో సహాయం కోసం కోరారు. పైపు లైన్ పగిలిపోవడంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

# కోర్టులకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్

**టి మీడియా,ఫిబ్రవరి 17,గుజరాత్:**




అహ్మదాబాద్, గాంధీనగర్‌లోని జిల్లా కోర్టులతో సహా గుజరాత్‌లోని ఆరు కోర్టులకు మంగళవారం ఈమెయిల్‌లద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయని అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లోని కనీసం రెండు డజన్ల పాఠశాలలకు బాంబు బెదిరింపు ఈమెయిల్‌లు వచ్చిన ఒక రోజు తర్వాత తాజా బెదిరింపు మెయిల్‌లు వచ్చాయి. వడోదర, వల్సాద్, రాజ్‌కోట్, అహ్మదాబాద్, గాంధీనగర్‌లోని జిల్లా కోర్టులను లక్ష్యంగా చేసుకుని తాజా బాంబు బెదిరింపు మెయిల్‌లు వచ్చాయి. కోర్టు అధికారిక చిరునామాకు బెదిరింపు ఇమెయిల్ వచ్చినట్లు పోలీసులు చెప్పారు. నివేదిక ప్రకారం, సీనియర్ పోలీసు అధికారులు వడోదర జిల్లా కోర్టుకు చేరుకుని కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేసి భద్రతా తనిఖీ ప్రారంభించారు. సోమవారం, అహ్మదాబాద్ తో పాటు 25 కి పైగా పాఠశాలలకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. ఆ తర్వాత అధికారులు క్యాంపస్‌లను ఖాళీ చేయించారు. గత నెల, గణతంత్ర దినోత్సవానికి కొన్ని రోజుల ముందు, అనేక అహ్మదాబాద్ పాఠశాలలకు ఇలాంటి బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి.

# పడకేసిన పారిశుధ్యం

**టీ మీడియా, ఫిబ్రవరి 17, పెబ్బేరు :**



మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీ లోని ఎనిమిదవ వార్డులో పారిశుధ్యం పడకేసింది తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో చెత్తకుప్పలు పెరిగిపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది దీంతో ఈగలు దోమలు ప్రబలి స్థానికులు రోగాల బారిన పడతారని ఆందోళన చెందుతున్నారు మున్సిపల్ అధికారులు వెంటనే అట్టి చెత్తను తొలగించాలని వార్డు ప్రజలు కోరారు నూతన కౌన్సిలర్ త్వరగా అయొక్క వార్డ్ మస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## శ్రీరంగాపూర్‌కు బస్సు సౌకర్యము నడిపించాలి

**డిపోమేనేజర్‌కు వినతి**

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో:**



శ్రీరంగాపూర్ మండలంనకు చెందిన సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ , శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా, బీఆర్ఎస్ నాయకులు శ్రీరంగాపూర్ మండల కేంద్రంనకు బస్సు సౌకర్యము లేక మండల కేంద్రానికి వచ్చి ఎంఆర్ఓ ఆఫీసు, యంపీడిఓ ఆఫీసు లకు వారి పనులకు వచ్చే రైతులకు, ప్రజలు ప్రయాణికులు,పుణ్య క్షేత్రం శ్రీరంగాపూర్ ఆలయం వచ్చే భక్తులకు బస్సు సౌకర్యము లేక ఈబ్బందులు పడుతున్నారు. కావున గతములో శ్రీరంగాపూర్ నుండి పెబ్బేరు మండలం వరకు 8 ట్రిప్పుల బస్సు సౌకర్యం ఉంది.ఎపుడు కూడా ఆ బస్సు సౌకర్యము కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు మండల ప్రజలు భక్తులు కోరుతున్నారు. కావున్నా వెంటనే బస్ సౌకర్యము కల్పించాలన్నీ వారు డిపో మేనేజర్ ని కొరారు. మార్చి నుండి జరిగే జాతర ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడపాలని శ్రీరంగాపూర్ మండల నాయకులు కొరారు.ఈ కార్యక్రమంలో, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా , సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, పర్వతాలు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో ఉద్రిక్తత

**టి మీడియా,ఫిబ్రవరి 17,క్యాతనపల్లి:**



చెన్నూర్ నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీలోచైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ను ఎన్నుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి బీఆర్ఎస్ నాయకులను పోలీసులు లోపలికి రాకుండా నిరోధించడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి నేతృత్వంలోని బిఆర్ఎస్ నాయకులు, పార్టీ కౌన్సిలర్లతో కలిసి ఫ్లైఓవర్ మీదుగా మున్సిపల్ కార్యాలయానికి వెళుతుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. పార్టీ కౌన్సిలర్లతో పాటు వెళ్లడానికి అనుమతించకపోవడంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఘర్షణ సమయంలో పోలీసులు, బిఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు తోసుకున్నారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయగా, పోలీసు సిబ్బంది, బీఆర్ఎస్ కార్యకర్తలు ఇద్దరూ గాయపడ్డారు. ఈ ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.నిబంధనల ముసుగులో వారు అతిగా ఉత్సాహంగా ఉన్నారని విమర్శించారు. 22 మంది సభ్యులున్న క్యాతన్‌పల్లి మునిసిపాలిటీలో కేవలం నాలుగు వార్డులను మాత్రమే గెలుచుకున్నప్పటికీ, ఓటర్ల తీర్పును అగౌరవపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ చట్టవిరుద్ధంగా చైర్‌పర్సన్ పదవిని దక్కించుకోవడానికి ప్రయత్నిస్తోందని, బీఆర్ఎస్-సీపీఐ కౌన్సిలర్లను అపహరించడాన్ని నివారించడానికి తాము కౌన్సిలర్లతో కలిసి వస్తున్నామని బాల్క సుమన్ అన్నారు. కార్మిక మంత్రి డాక్టర్ జి వివేక్, పెద్దపల్లి ఎంపీ వి వంశీ కృష్ణ ఆదేశాల మేరకు పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## కార్యదర్శుల విధులపై అవగాహన

**టీ మీడియా, ఫిబ్రవరి 17, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయం వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంగ్రామపంచాయతీ చట్టం మరియు వార్డు సభ్యులు సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల విధులు మొదలగు విషయాలు ఈరోజు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో టిఓటిలు పంచాయతీ కార్యదర్శి రజాక్ ,శంకర్, కాశమన్న, రాజేష్ పంచాయతీ కార్యదర్శి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణలో అందరూ వార్డు సభ్యులు ఆత్మకూరు మండలంలోని అన్ని పంచాయతీల నుండి 100% హాజరు కావాలని ఎంపీవో శ్రీరామ్ రెడ్డి కోరారు అదేవిధంగా ఇట్టి శిక్షణ 20.02.2026 వరకు ఉంటుందని తెలియజేశాడు.

# పడకేసిన పారిశుధ్యం

• రోడ్డుపై మురికి నీరు, చెత్తాచెదరం

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**





వనపర్తి మున్సిపాలిటీ లోని 21 వార్డులో పారిశుధ్యం పడకేసింది. మురికి కాలువలో చెత్త పెరిగిపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. దీంతో ఈగలు, దోమలు ప్రబలి స్థానికులు రోగాల బారిన పడతారని ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే అట్టి చెత్తను తొలగించాలని వార్డు ప్రజలు కోరారు. అదేవిధంగా చాలా ఇండ్ల మధ్య మురికి కాలువలు లేకపోవడంతో మురికి నీరు ఇండ్ల మధ్య చేరి దుర్వాసన వస్తుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను ధ్వంసం చేయడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. మారెమ్మ కుంట దగ్గర వ్యాపారులు చెత్తాచెదరం వేయడంతో కుక్కలు, పందుల బెరద ఎక్కువగా ఉంది. చిన్నపిల్లలు రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు.కావున నూతన కౌన్సిలర్ వార్డులో పర్యటించి వార్డ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.


# పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించాలి

• నేషనల్ హైవే రోడ్డు పనులను అడ్డగింత

**టి మీడియా,ఫిబ్రవరి 17,ముత్తారం:**



నేషనల్ హైవే రోడ్డులో భూములు కోల్పోతున్న తమకు పూర్తిస్థాయి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని నిర్వాసిత రైతులు మంగళవారం రోడ్డుపనులను అడ్డగించారు. ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో తమ వ్యవసాయ భూముల కు, బావులకు నష్టపరిహారం డబ్బులు మొత్తం వెంటనే చెల్లించేంత వరకు పనులు జరగనివ్వబోమని రైతులు టెంట్ వేసుకొని బైఠాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సార్ వచ్చి తమకు న్యాయం చేసేంత వరకు ఇక్కడి నుండి వెళ్ళాబోమంటూ రైతులు భీష్మంచుకొని కూర్చున్నారు.



# మున్సిపల్ మొక్కు

**టీ మీడియా, ఫిబ్రవరి 17, పెబ్బేరు:**

మున్సిపాలిటీలో మొన్నటి జరిగినటువంటి మున్సిపాలిటీ ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ .ఇందులో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా అక్కి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికైనందుకు కంచిరావుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బాలగౌడ్ సోమగౌడ్ కోటేశ్వర్ గౌడ్ చెరుకు బాలగౌడ్ భాస్కర్ వడ్డే శ్రీకాంత్ ఉదయ్ గౌడ్ దిలీప్ శివ కుమార్ తదితరులు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ బృందం తో 101 టెంకాయలను మిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో మొక్కను తీర్చుకోవడం జరిగింది.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక

**తెలంగాణ హాకీ జట్టుకు కెప్టెన్ గా వనపర్తి జిల్లా వాసి**

**టీ మీడియా ,, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**




ఫిబ్రవరి 17 నుండి 28 వ తారీకు వరకు న్యూఢిల్లీలో జరిగే జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్లో పాల్గొనే తెలంగాణ హాకీ జట్టుకు వనపర్తి జిల్లా , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమందడిలో ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న మన్యం యాదవ్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్న తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు.గతంలో ఆరు సార్లు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ పోటీల్లో పాల్గొని ఈ సంవత్సరం న్యూఢిల్లీలో జరుగుతున్న జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పోటీలకు కెప్టెన్ గా ఎంపిక కావడం జరిగినది. ఎంపికైన మన్యం యాదవ్ ను పెద్దమందడి సర్పంచ్ గంగమ్మ రవి , వనపర్తి జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొలమోని కుమార్, తెలంగాణ సెక్రటేరియట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ నరేష్, కోచ్ ఆనంద్ , జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న ,ఉపాధ్యాయ బృందం , గ్రామ పెద్దలు అభినందించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పోటీలలో పాల్గొంటున్న తెలంగాణ హాకీ జట్టుకు నాయకత్వం వహించడం వనపర్తి జిల్లాకు గర్వకారణంగా ఉంది. అలాగే మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని వనపర్తి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు


**టీ మీడియా, ఫిబ్రవరి 17, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని చౌరస్తాకుయువతను తెలంగాణను ఏకద్దాటిపై నడిపి, ఉద్యమం పుట్టించి, ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా దిశగా తీసుకెళ్లిన పోరాట యోధుడు కెసిఆర్ అని మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్దయ్య పేర్కొన్నారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాలన యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మోహన్, గోవిందాచారి, శ్రీశైలం, మల్లేష్,ఈశ్వరప్ప దుర్గయ్య, గోపాల్ రెడ్డి, సలావోద్దీన్, మాణిక్యం, కిష్టయ్య యాదయ్య, జయవర్ధన్, సాయిబాబా, సాయిబాబా, కిష్టయ్య, వెంకట్, నాగరాజు గౌడ్, రాజేందర్, మహేందర్, అనిల్, శివ చంద్రశేఖర్, యాదగిరి, రమేష్, దుర్గా ప్రసాద్, వసంత్, సాయిలు, మధు, ప్రవీణ్ శ్రీశైలం, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా, ఫిబ్రవరి 17, వనపర్తి బ్యూరో :**



’ కొత్తకోట పట్టణంలో అందుబాటులో ఉన్న చైర్మన్ భర్త అరుణ శ్రీనివాస్, కౌన్సిలర్లు గాడిదల మురళి, సంజీవ్, ముంత రామకృష్ణ గార్లను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. కొత్తకోట పట్టణంలో సోమవారం పదవీ ప్రమాణం చేసిన వారిలో అందుబాటులో ఉన్న చైర్మన్, కౌన్సిలర్ లను ఘనంగా సత్కరించి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా” సతీష్ యాదవ్. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ప్రజల మద్దతుతో గెలిచిన కాంగ్రెస్ చైర్మన్ భర్త అరుణ శ్రీనివాస్ , సంజీవ్ , గార్డుల మురళి , అలాగే బీ.ఆర్.ఎస్ కౌన్సిలర్ ముంత మంజులా రామకృష్ణ ని సన్మానించడం జరిగిందిరాబోవు కాలంలో వనపర్తి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో నిజాయితీగల కౌన్సిలర్లను, చైర్మన్ లను సన్మానించడం జరుగుతుందనీ సతీష్ యాదవ్ వెల్లడించారు. గెలిచినవారు ప్రజలకు సేవ చేయాలని, ఓడినవారు కూడా ప్రజాక్షేత్రంలోనే ఉండాలని వారిపై కూడా ప్రజలు నమ్మకం ఉంచి ఓట్లు వేశారని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా” సతీష్ యాదవ్, మాజీ ఎంపిటిసి సత్యం యాదవ్, రామకృష్ణ, తిరుపతయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తరపున పోటీ చేసిన అభ్యర్థులకు సన్మానం

**టీ మీడియా, ఫిబ్రవరి 17, ఆత్మకూరు:**





వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులందరికీ సాయంత్రం ఆత్మకూర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మండ్ల సురేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, మాజీ కౌన్సిలర్ మహేశ్వరి సీనియర్ నాయకులు జిందే శ్రీనివాసులు ఆనంద్ , సమద్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సన్మానం చేశారు.

## వామన్ రావు దంపతుల హత్య కేసు

• దోశులకు శిక్ష విధించాలి

• బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు

**టి మీడియా,ఫిబ్రవరి 17,మంథని:**



వామన్ రావు దంపతుల హత్య కేసు సిబిఐ త్వరగా విచారించి దోశులకు చట్ట పరంగా శిక్ష విధించాలని మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోతం రెడ్డి కోరారు. మంథని బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో కోర్టు ఆవరణలో న్యాయవాదులు గట్టు వామన్ రావు, నాగమణి దంపతుల 5వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ న్యాయ వాదులకు రక్షణ చట్టం త్వర గా తీసుక రావాలని, వామన్ రావు దంపతుల హత్య కేసు సిబిఐ త్వరగా విచారించి దోశు లకు చట్ట పరిధి లో శిక్షలు అమలయ్యే విదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాస్కర్ రెడ్డి, డి.విజయ్ కుమార్, కటుకం శ్రీనివాస్, స్రవంతి, శశి భూషణ్ కాచె, సతీష్, వ్యాస్, మన్సూర్ తదితరు పాల్గొన్నారు

## ప్రార్థనల పేరుతో ఇంట్లోనే మృతదేహం

**టి మీడియా,ఫిబ్రవరి 17,హైదరాబాద్:**



కూకట్‌పల్లిలో యువతి మృతదేహాన్ని నాలుగు రోజులుగా అంత్యక్రియలు నిర్వహించకుండా ఇంట్లో ఉంచడంపై ఒక కుటుంబం తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో స్థానికులు కుటుంబ సభ్యులను ప్రశ్నించగా, ప్రార్థనలు పూర్తి చేసిన తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబం తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కూకట్‌పల్లిలోని రామకృష్ణనగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో శమంతకమ్మి అనే మహిళ, ఆమె ముగ్గురు పిల్లలు నివసిస్తున్నారు. అయితే, శమంతకమ్మి చిన్న కుమార్తె శైలజ ఫిబ్రవరి 13న ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్య సమస్యల కారణంగా మరణించింది. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు.వారు మృతదేహాన్ని ఫ్రీజర్‌లో భద్రపరిచి, ఇంటికి తాళం వేసి ఉంచారు కానీ అంత్యక్రియలు నిర్వహించలేకపోయారు. అంత్యక్రియలు నిర్వహించడంలో జాప్యం గురించి స్థానికులు కుటుంబ సభ్యులను ప్రశ్నించగా, ఆ కుటుంబం కఠినంగా మాట్లాడి, తమ కోరిక మేరకు ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. వేరే మార్గం లేకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇంటికి చేరుకుని, శమంతకమ్మి కుటుంబానికి అంత్యక్రియలు నిర్వహించకపోతే మున్సిపల్ అధికారులు లాంఛనాలను పూర్తి చేస్తారని స్పష్టం చేశారు. తరువాత శమంతకమ్మి, ఆమె కుటుంబం మృతదేహాన్ని ఏలూరులోని వారి స్వస్థలానికి తరలించారు.

